తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
8 మే 2026
పేజీలు : 08



- ఆక్రమణదారులపై కఠిన చర్యలు
- పూడికతీత, డ్రైనేజీ వ్యవస్థల ఏర్పాటు
- వాకింగ్ ట్రాక్‌లు, హరిత వనాలు, వినోద సదుపాయాలు
- పర్యావరణ పరిరక్షణతో పాటు భూగర్భజలాలు మెరుగు

**ఆక్రమణలు తొలగింపు, గట్టు బలోపేతంతో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**

# ఉప్పల్ నల్ల చెరువు వేగంగా పునరుద్ధరణ



ఉప్పల్ ప్రాంత ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిన నల్ల చెరువు పునరుద్ధరణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన ఈ చెరువును తిరిగి అభివృద్ధి చేసి, ప్రజలకు ఉపయోగపడేలా మరియు భవిష్యత్తులో ఆధునిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రస్తుతం చెరువు పరిసరాల్లో ఉన్న అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలను తొలగించే పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. చెరువు అసలు హద్దులను గుర్తించడానికి ప్రత్యేక సర్వేలు నిర్వహిస్తూ, చెరువు భూభాగాన్ని కాపాడేందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఆక్రమణల వల్ల తగ్గిపోయిన చెరువు విస్తీర్ణాన్ని పునరుద్ధరించే దిశగా పనులు వేగంగా సాగుతున్నాయి.

- ఉప్పల్, మే 07 (జనంసాక్షి):




# వ్యవసాయ క్షేత్రాలు సౌర విద్యుత్ కేంద్రాలుగా మారాలి

**రైతులకు తక్కువ ఖర్చుతో విద్యుత్ సరఫరా అందుతుంది**

- గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి

# భారత రాజ్యాంగం సమాజ అభివృద్ధికి మార్గదర్శకం

- అంబేద్కర్ ఆశయాలతో సమాజ అభ్యున్నతే లక్ష్యం
- మహిళల సాధికారతకు అంబేద్కర్ చూపిన మార్గం ఆదర్శం
- మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి



హయత్ నగర్, మే 07 (జనం సాక్షి) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం సమాజ అభివృద్ధికి మార్గదర్శకం అని కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. నాగోల్, బండ్లగూడ లోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా జి.ఎస్.ఐ కార్యాలయంలో జిఎస్ఐ సదర్న్ రీజియన్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై, జిఎస్ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. ముఖ్యంగా మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక అవకాశాలు కల్పించేలా అంబేద్కర్ ఆలోచనలు, చర్యలు ఉన్నాయని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా రిజర్వేషన్లకు మార్గం సుగమం చేశారని చెప్పారు.

# ఉప్పల్ నల్ల చెరువు పునరుద్ధరణ పనులు వేగవంతం



**ఉప్పల్ మే 07 ( జనం సాక్షి ):** ఉప్పల్ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రాధాన్యత కలిగిన నల్ల చెరువు పునరుద్ధరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన ఈ చెరువును తిరిగి అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. చెరువు పరిరక్షణతో పాటు భవిష్యత్తులో దీనిని ఆధునిక సదుపాయాలతో కూడిన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం చెరువు పరిసర ప్రాంతాల్లో ఉన్న అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలను తొలగించే పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. చెరువు పూర్తి స్థాయిలో రక్షణ పొందేందుకు అధికారులు ప్రత్యేక సర్వేలు నిర్వహిస్తూ అసలు హద్దులను గుర్తిస్తున్నారు. చెరువు భూభాగాన్ని కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఆక్రమణల కారణంగా తగ్గిపోయిన చెరువు విస్తీర్ణాన్ని తిరిగి పునరుద్ధరించే దిశగా అధికారులు పనిచేస్తున్నారు.వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసే సమయంలో చెరువు గట్టుకు ఎటువంటి ప్రమాదం కలగకుండా గట్టు బలోపేత పనులను వేగవంతం చేశారు. నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు చెరువులో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగిస్తూ పూడికతీత పనులు కొనసాగుతున్నాయి. అదేవిధంగా చెరువులోకి మురుగు నీరు చేరకుండా ప్రత్యేక డ్రైనేజ్ వ్యవస్థలను ఏర్పాటు చేసే దిశగా కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ పునరుద్ధరణ పనులను 'హైడ్రా' ఆధ్వర్యంలో సమన్వయంతో నిర్వహిస్తున్నారు. చెరువు అభివృద్ధి పూర్తయిన తర్వాత ఈ ప్రాంతాన్ని ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో కూడిన వినోద కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు, హరిత వనాలు, కూర్చునే ప్రదేశాలు, అందమైన లైటింగ్, పిల్లల ఆట స్థలాలు, విశ్రాంతి మండపాలు వంటి సదుపాయాలు ఏర్పాటు చేసే ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నట్టు సమాచారం.ప్రకృతి సౌందర్యాన్ని కాపాడుతూ కుటుంబాలతో కలిసి సందర్శించేందుకు అనువైన పర్యాటక ప్రదేశంగా నల్ల చెరువును అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే ఉప్పల్ ప్రాంత ప్రజలకు ఇది ఒక ప్రత్యేక ఆకర్షణగా మారడంతో పాటు స్థానికంగా పర్యాటక అభివృద్ధికి కూడా దోహదపడే అవకాశం ఉందని భావిస్తున్నారు.అలాగే చెరువు పునరుద్ధరణతో భూగర్భ జలాల స్థాయి మెరుగుపడటంతో పాటు పరిసర ప్రాంతాల్లో వర్షాకాల ముంపు సమస్యలు కూడా గణనీయంగా తగ్గే అవకాశముందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పర్యావరణ పరిరక్షణకు కూడా ఈ ప్రాజెక్ట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెబుతున్నారు.స్థానిక ప్రజలు కూడా నల్ల చెరువు అభివృద్ధి పనులపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన చెరువు ఇప్పుడు పునరుద్ధరణ దిశగా ముందుకు సాగుతుండటం సంతోషంగా ఉందని పేర్కొంటున్నారు. చెరువు అభివృద్ధి పూర్తయితే ఉప్పల్ ప్రాంత అందం మరింత పెరుగుతుందని, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# జీవో నంబర్7 ను తక్షణమే వెనక్కి తీసుకోవాలి

## కొమ్మనబోయిన సైదులు యాదవ్



**సికింద్రాబాద్(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 7 ను తక్షణమే వెనక్కి తీసుకోవాల నిబీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద సైదులు యాదవ్ ఆధ్వర్యంలో ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు జీవో ప్రతులను చింపి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కొమ్మనబోయిన సైదులు యాదవ్ మాట్లాడుతూ...జీవో నంబర్ 7 ద్వారా విద్యార్థులకి నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్ విధానం ప్రభుత్వం ఎత్తి వేసే కుట్ర లో భాగంగానే ఈ జీవో తీసుకొచ్చారని మండిపడ్డారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు. స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ పాత పద్ధతులలోనే కొనసాగించాలన్నారు. ఒక వైపు ప్రభుత్వం కోర్సు పూర్తి చేసిన విద్యార్థుల నుండి ఎటువంటి డబ్బులు తీసుకోకూడదు అని కళాశాల యాజమాన్యాలకు చెపుతున్న పట్టించుకోవడం లేదన్నారు. నిబంధనలు ఏ మాత్రం లెక్క చేయకుండా విద్యార్థుల నుండి ఫీజులను ముక్కు పిండి వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటిన ఇప్పటివరకు ఎటువంటి స్పష్టత లేదన్నారు. ప్రభుత్వం అనాలోచిత వైఖరి కారణంగా విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్సీ, ఈబీసీ, మైనారిటీ విద్యార్థుల మీద వివక్షత కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖను పూర్తిగా నిర్వీర్యం చేసే చర్యలు కొనసాగుతున్నాయన్నారు. అణగారిన, వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఉన్నత మైన విద్య కు దూరం చేసే కుట్రపూరితమైన విధానం తప్ప ఇంకోటి ఏమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎస్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు చేరాల వంశీ, ఓయూ విద్యార్థి నాయకులు ప్రభాకర్, అనిల్, సాయి కిరణ్,, అనిల్, కుమార్, సంజయ్,శివ, అనిల్ నాయక్, నరేష్, సురేష్, అభి తదితరులు పాల్గొన్నారు.

# చలో పరేడ్ గ్రౌండ్ సభను విజయవంతం చేయాలి



**రాజేంద్రనగర్,మే7(జనంసాక్షి)** ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని అత్తాపూర్ హైదర్గూడ డివిజన్ బీజేపీ యువ మోర్చా నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యువ మోర్చా డివిజన్ అధ్యక్షుడు సుల్గే మణికంఠ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.సభకు అత్తాపూర్ హైదర్గూడ డివిజన్ నుంచి 100కు పైగా బైక్‌లతో భారీ ర్యాలీగా పరేడ్ గ్రౌండ్స్‌కు తరలివెళ్లాలని నిర్ణయించారు. ప్రధాని మోదీ సభను చారిత్రాత్మకంగా విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సుల్గే మణికంఠ కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షుడు సుల్గే వెంకటేష్, పసుపుల సందీప్ ముదిరాజ్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, అమర్ రెడ్డి, భూపాల్, అఖిల్, లఖన్, శివరాజ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాల ముంపు నివారణకు ఉప్పల్‌లో ముందస్తు చర్యలు

## రూ.40 లక్షలతో ప్రధాన నాలాల్లో పూడికతీత పనులు పరిశీలించిన మందుముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ మే 7 ( జనం సాక్షి ):** ఉప్పల్ నియోజకవర్గంలో వర్షాకాలంలో ముంపు సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రధాన నాలాల్లో పూడికతీత పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.గురువారం ఉప్పల్ డివిజన్ పరిధిలో రూ.40 లక్షల వ్యయంతో చేపడుతున్న నాలాల పూడికతీత పనులను మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వలు, ముంపు సమస్యలు రాకుండా అన్ని ప్రధాన నాలాలను శుభ్రపరుస్తున్నామని ఆయన తెలిపారు.శేషసాయి నగర్ నుండి నల్లచెరువు వరకు, కావేరి నగర్ కాలనీ నుండి నల్లచెరువు వరకు, అలాగే రామంతాపూర్ టీవీ కాలనీ నుండి సత్యనగర్ కల్వర్ట్ వరకు నాలాల పూడికతీత పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. నాలాల్లో పేరుకుపోయిన మురుగు, చెత్తను పూర్తిగా తొలగించి నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించిన ఆయన, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ పనులపై స్థానిక ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ సమస్యల పరిష్కారానికి ముందుకొస్తున్న మందుముల పరమేశ్వర్ రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈ వెనీల్ గౌడ్, ఏఈ రాజ్ కుమార్, నరసయ్య, ప్రభాకర్, రాకేష్ నాయక్, సల్లా ప్రభాకర్ రెడ్డి, పవన్, శ్రీనివాస్, వేణు, మహేశ్, సత్తిరెడ్డి, సోమరెడ్డి, జగన్ రెడ్డి, నాగేష్, రంగారెడ్డి, గల్లయ్య, ఓబుల్ రెడ్డి, సంతోష్, సమ్మయ్య, గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రామంతాపూర్, చిల్కానగర్ ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల పనులు ముమ్మరం



**ఉప్పల్ మే 07 ( జనం సాక్షి ):** వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో రామంతాపూర్ మరియు చిల్కానగర్ ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు ముందస్తు చర్యలను వేగవంతం చేశారు. ముఖ్యంగా ప్రతి సంవత్సరం వర్షాకాలంలో తలెత్తే ముంపు సమస్యలు, డ్రైనేజీ ఇబ్బందులు, రోడ్ల దెబ్బతినే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, నాలాల పూడికతీత, రహదారుల మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన కొనసాగిస్తున్నారు. ప్రాంతంలోని ప్రధాన నాలాలు, కాలనీల్లోని అంతర్గత డ్రైనేజీ మార్గాలను పరిశీలిస్తూ అధికారులు మట్టి, చెత్త, మురుగును తొలగించే పనులను చేపడుతున్నారు. ఎన్నో రోజులుగా పేరుకుపోయిన చెత్త కారణంగా నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా యంత్రాలతో శుభ్రపరిచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భారీ వర్షాలు కురిసిన సమయంలో నీరు నిల్వ కాకుండా డ్రైనేజీ లైన్లను పూర్తిస్థాయిలో శుభ్రపరుస్తున్నారు. ముఖ్యంగా గతంలో వర్షాల సమయంలో ముంపుకు గురైన లోతట్టు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. నీరు నిలిచిపోయే ప్రాంతాల్లో అదనపు డ్రైనేజీ లైన్లు ఏర్పాటు చేయడం, పాత పైపులను మార్చడం, చెడిపోయిన మ్యాన్‌హోల్ కవర్లను సరిచేయడం వంటి పనులు చేపడుతున్నారు. కాలనీల్లోని చిన్న నాలాల నుండి ప్రధాన నాలాల వరకు నీటి ప్రవాహం సజావుగా సాగేందుకు సమగ్ర చర్యలు తీసుకుంటున్నారు.అదేవిధంగా వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా రహదారుల మరమ్మతు పనులను కూడా వేగవంతం చేశారు. గుంతలు ఏర్పడిన రోడ్లను పూడ్చడం, దెబ్బతిన్న రహదారులను పునరుద్ధరించడం, వర్షపు నీరు నిలిచే ప్రాంతాల్లో రోడ్ లెవెలింగ్ చేయడం వంటి పనులు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా స్కూళ్లు, మార్కెట్లు, ప్రధాన రహదారులు, కాలనీల్లో ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో మరమ్మతు పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారు.మున్సిపల్ అధికారులు తరచూ ప్రాంతాలను సందర్శిస్తూ పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నారు. పనుల్లో నాణ్యత పాటించాలని, వర్షాకాలం ప్రారంభానికి ముందే అన్ని పనులు పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఎక్కడైనా డ్రైనేజీ సమస్యలు ఉంటే వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచిస్తున్నారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నామని అధికారులు తెలిపారు. వర్షాకాలంలో ముంపు సమస్యలు తగ్గించడం, దోమల వ్యాప్తిని నియంత్రించడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.స్థానిక ప్రజలు కూడా ఈ పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ముందుగానే పనులు చేపట్టడం మంచిదని అభిప్రాయపడుతున్నారు. నాలాల పూడికతీత, రోడ్ల మరమ్మతులు పూర్తయితే రామంతాపూర్, చిల్కానగర్ ప్రాంతాల్లో ముంపు సమస్యలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# బంట్వారం మోడల్ స్కూల్లో ఇంటర్ ప్రవేశాలు



**బంట్వారం మే 6 (జనం సాక్షి)** బంట్వారం మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీలో ఇంటర్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రిన్సిపల్ బ్యుల. తెలియపరిచారు ఎంపీసీ. బైపిసి. సి ఈ సి. ఏ సి ఈ. ప్రతి ఒక్క గ్రూపుల్లో తలో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. 10వ తరగతి మార్కుల ఆధారంగానే ఎంపిక ఉంటుందని వెల్లడించారు. వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

# వ్యవసాయ క్షేత్రాలు సౌర విద్యుత్ కేంద్రాలుగా మారాలి

- రైతులకు తక్కువ ఖర్చుతో విద్యుత్ సరఫరా అందుతుంది
- గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్, మే 7(జనం సాక్షి ):** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్ రైతు వేదికలో "అన్నదాత -- విద్యుత్ ప్రదాత" కార్యక్రమంపై విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ క్షేత్రాలు సౌర విద్యుత్ కేంద్రాలుగా మారాలని, రైతులు సౌర విద్యుత్ ఉత్పత్తిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం-కుశం పథకం ద్వారా రైతులు తమ భూముల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వంచే భారీ సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. రైతులు ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను ప్రభుత్వానికి విక్రయించడం ద్వారా లక్షల రూపాయల ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రతి పేదవాడు సంతోషంగా జీవించాలన్నదే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రతి




గ్రామంలో ప్రజలకు, రైతులకు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. రైతుల సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సీహెచ్ భాస్కర చారి, సర్పంచ్‌లు జక్క రవీందర్ రెడ్డి, కోట ప్రభాకర్ రెడ్డి, అల్లే ఐలయ్య యాదవ్, ఏ డి ఈ శ్రీనివాస్, ఏ ఈ లు నరేందర్, రాములు, మండల వ్యవసాయ శాఖ అధికారి పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10న ప్రధాని మోడీ సభను విజయవంతం చేయాలి



**ఖైరతాబాద్, మే 07 (జనం సాక్షి) :** ఈనెల 10న తెలంగాణ రాష్ట్రంలో పలు అభివృద్ధి పనుల ప్రా రంభోత్సవానికి విచ్చేయనున్న ప్రధానమంత్రి నరేం ద్ర మోదీని రాకకు స్వాగతం పలుకుతూ బుధవా రం సంజీవరెడ్డి నగర్ డివిజన్ లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో పలువురు బీజేపీ నేతలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'దేశం కోసం మోదీ మోదీ కోసం మనం' భారీ బహిరంగ సభకు బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర మాజి ప్రధాన కార్యదర్శి పి.చరణ్ సింగ్ తెలంగాణ రాష్ట్ర ప్రజలని ఆహ్వానంచారు. అందరూ హాజరు కావాలని కలిసికట్టుగా ఈ బహి రంగ సభ విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. దేశ అభివృద్ధిలో భాగస్వామ్యంలో కావా లని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఎన్.నవీన గౌడ్, రావుల లక్ష్మి నారాయణ, రజిత రెడ్డి, చందు ముదిరాజ్ పాల్గొన్నారు.

## జేఏఐని
### పరిచయం చేసిన ఫిన్వాసియా

**ఖైరతాబాద్, మే 07 (జనం సాక్షి) :** డిజిటల్ ఫైనా న్షియల్ ఎకోసిస్టమ్ను నిర్మిస్తున్న గ్లోబల్ మల్టీ, డిసి ప్లినరీ సంస్థ ఫిన్వాసియా, భారత దేశపు మొదటి వాయిస్ టు వాయిస్ ఏజే ఫైనాన్స్ బడీ అయిన జేఏఐని ప్రారంభించినట్లు జేయూఎంపిపి సీఈఓ సర్వజీత్ సింగ్ వర్క్ బుధవారం నగరంలో విడు దల చేసిన ఒక ప్రకటనలోపేర్కొన్నారు. ఆయనమాట్లాడుతూ ఎస్ బ్యాంక్ తో భాగస్వామ్యంగా, ఇది జేయూఎంపిపి ప్లాట్ఫారమ్‌లో సమగ్రంగా అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇది యాప్ ఆధారిత మనీ మేనేజ్మెంట్ నుంచి సంభాషణ ఆధా రిత ఆర్థిక మార్గదర్శకత్వం వైపు మార్పును సూచి స్తుందని తెలిపారు. ప్లే స్టోర్, ఆప్ స్టోర్ లో జేయూ ఎంపిపి అందుబాటులో ఉందన్నారు. తద్వారా జేఏఐని సేవలు వినియోగించుకోవచ్చు అని తెలిపారు.

## వాణిజ్య గ్యాస్ సిలిండర్,నిత్యావసరం సరుకులు,ధరలు తగ్గించాలి




**నిజాంపేట్ మే 7 (జనం సాక్షి)** పెరిగిన నిత్యవసర వస్తువులతో రాష్ట్రంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పెరిగిన వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలని, సిపిఐ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు గురువారం నిజాంపేట్ మెయిన్ రోడ్డులో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ప్రజా, రైతు, కార్మిక వెతిరేక విదనాలను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరసనలో భాగంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పటు అయినా తరువాత అనేక సార్లు గ్యాస్ ధరలు పెంచడం జరిగింది అని అన్నారు. అలాగే పెట్రోల్, డీజిల్ కొరత లేకపోయినా కొరత ఉన్నట్లు, దానికి అమెరికా, ఇరాన్ యుద్ధమే కారణము అని తెలుపుతూ తాత్కాలిక కృత్రిమ కొరతను సృష్టించి తద్వారా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచే యోచనలో మోడీ ప్రభుత్వం వుందని వారు వివరించారు. దేశ వ్యాప్తంగా నిత్యావసర సరుకుల ధరలు, కూరగాయల ధరలు పెరిగిన కేంద్ర ప్రభుత్వం తగ్గించే ప్రయత్నం చేయడం లేదు అని అన్నారు. కానీ రోజు వారి కూలీకీ మాత్రం జీతం పెరగడం లేదు అని గుర్తు చేశారు. కనుక దేశ వ్యాప్తంగా రైతులను, కార్మికులను, విద్యార్థులను సమీకరించి పెరిగిన ధరలు తగ్గించే వరకు పెద్ద ఎత్తున్న పోరాటాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆశి. యాదయ్య, పొన్నకంటి దస్తగిరి, నర్సింహా, కృష్ణ, దుర్గయ్య, మల్లేష్, శంకర్, నర్సమ్మ, భాగ్యమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల సహకార సంఘం కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టిన దేవర వెంకటరెడ్డి



**చేవెళ్ల, మే 07 (జనంసాక్షి)** తెలంగాణ హైకోర్టు తీర్పు ప్రకారం జీవో విడుదలైన సందర్భంగా గురువారం చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ గా దేవర వెంకట్ రెడ్డి, డైరెక్టర్లు కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారికి రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సింపుల్ సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, శాలువాతో సన్మానించి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. రైతులకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమతా రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, డైరెక్టర్ లు బండారి సువర్ణ, మద్దెల లక్ష్మమ్మ, పాటి దామోదర్ రెడ్డి, అంజి రెడ్డి, ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు చింపుల శైలజ, కౌన్సిలర్లు పైండ్ల మధుసూదన్ రెడ్డి, తాళ్లపల్లి నరసింహులు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, అత్తెల్లి రవీందర్ రెడ్డి, మల్గారి శ్రీకాంత్ రెడ్డి, సహకార సంఘం సిబ్బంది పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మృత్యురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



**మర్పల్లి మే 07(జనంసాక్షి)** మర్పల్లి మండల పరిధిలోని మల్లికార్జునగిరి గ్రామానికి చెందిన గౌండ్ల శమమ్మ అనారోగ్యం కారణంగా మరణించడం జరిగినది. ఇటి విషయం బి ఆర్ యస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మర్పల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షులు, రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి మృత్యురాలు కుటుంబనికిసానుభూతితెలిపారు. అంత్యక్రి యల కొరకు 5000/- రూపాయలు పంపడం తో గ్రామ పార్టీ నాయకులు మహిపాల్, రత్నం, శ్రీకాంత్, సంపత్, సంజువులు, వెంకటేశం, తదితరులు మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.

## వరి కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే



**శామీర్ పేట్, మే 7(జనం సాక్షి )** శామీర్ పేట్ సొసైటీ కేంద్రంలో సొసైటీ చైర్మన్ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రంను ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డిలు ముఖ్య అతిధులుగా విచ్చేసి ప్రారంభించారు. గురువారం రైతులు పండించిన వడ్ల కోసం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు . అలియాబాద్, జగన్ గూడ, కేశవరం, ఎంసి పల్లిలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి,మేడ్చల్ జిల్లా ఆర్ టి ఏ మెంబర్ జైపాల్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్,అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కంతం శిరిష,ఎంసి పల్లి మున్సి పల్ చైర్మన్ జాం రవి, కౌన్సిల్లర్లు, డైరెక్టర్లు, నాయకులు ఐలయ్య యాదవ్, వెంకట్ రెడ్డి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కార్డులను ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలి
### గడ్డమల్లయ గూడ సర్పంచ్ అచ్చన మంగా జంగయ్య



**యాచారం, మే 7(జనం సాక్షి )** గ్రామంలో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ప్రతి కార్మికులు లేబర్ కార్డులను తప్పనిసరిగా తీసుకోవాలని గడ్డం మల్లయ్య గూడ గ్రామ సర్పంచ్ అచ్చన మంగా జంగయ్య అన్నారు. గురువారం గ్రామంలో గ్రామ సర్పంచ్ తన సొంత డబ్బులతో 2004 మంది కార్మికులకు ఐదు సంవత్సరాల వరకు ఇన్సూరెన్స్ చేయించారు. భవన నిర్మాణ కార్మికులకు ఇన్సూరెన్స్ చేయించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గ్రామంలో ఎవరైనా లేబర్ కార్డు ఇన్సూరెన్స్ చేయించుకోవాలంటే తనను సంప్రదించాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇన్సూరెన్స్ చేయించే బాధ్యత తనదని తెలిపారు. గ్రామ సర్పంచ్ గా గ్రామ అభివృద్ధికి తోడ్పాటు ఇస్తూ ఆపదలో ఉన్న వారికి కూడా అండగా ఉంటానని తెలిపారు గ్రామ అభివృద్ధికి పార్టీలకతీతంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొడ్డు శ్రీశైలం, దండు శ్రీశైలం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అనాథ పిల్లలని బాల కార్మికులుగా మారకుండా చూడండి సారూ

### వి.యం. హటరీంలో ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభించాలి

### సీఎం కి బాలల హక్కుల సంక్షేమ సంఘం విజ్ఞప్తి





**హయత్ నగర్, మే 07 (జనం సాక్షి)** కొత్తపేట లోని విక్టోరియా మెమోరియల్ హోం లో అనేక ఏళ్లుగా తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలు పదవతరగతి వరకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చదువుతున్నారు. ఐతే పదవతరగతి పూర్తి అయిన తర్వాత ఇక్కడ ఇంటర్మీడియట్ తరగతులు చదవడానికి జూనియర్ కళాశాల లేదు. అందువల్ల పదవ తరగతి తర్వాత వీరిని హటరీం నుంచి బయటకు పంపడంతో ఈ అనాథ పిల్లలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పై చదువులు చదవడానికి వసతి గానీ, ఆర్థిక స్థోమత గానీ వీరిని చూడడానికి నా అన్న వాళ్ళు ఎవరూ లేని పరిస్థితుల్లో బయట ఉండి తమ చదువులు కొనసాగించలేక పోతున్నారు. కావున ఇక్కడ ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభించాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తుంది. తెలంగాణ విద్యామిషన్ కూడా హైస్కూలులో+2 తరగతులు(ఇంటర్మీడియట్ తరగతులు) ప్రారంభించాలని సిఫార్సు చేయడము జరిగిందని, వి.యం. హటరీంలో ఇంటర్ కళాశాల(+2 తరగతులు) లేకపోవడం వలన పదవ తరగతి తర్వాత చదువులు మధ్యలో ఆపేసి బాల కార్మికులుగా మారడం జరుగుతుంది. వీరి ఆలనా పాలనా చూసే వారు లేకపోవడంతో వీరు రోడ్డున పడే పరిస్థితులు ఏర్పడుచున్నవి. ఈ పిల్లలు ఇక్కడ పదవ తరగతి చదివిన తర్వాత పై చదువులు చదవడానికి అవకాశం లేకుండా ఉంది. పదవ తరగతి తర్వాత వీరికి వసతి కూడా ఉండదు. కావున పదవ తరగతి చదివిన తర్వాత పై చదువులు చదవడానికి విఎంహోం లోనే హాస్టల్ తో కూడిన ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం కోరుతున్నది. సువిశాలమైన మైదానము కలిగిన చారిత్రక ప్రదేశం ఇది. ఇలాంటి వి.యం. హటరీం భూములను ఎప్పటి నుండో బడా బాబులు హస్తగతం చేసుకోవడానికి గతంలో పలు విధాలుగా ప్రయత్నాలు చేయడం జరిగింది. ఇంటర్, డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలు ప్రారంభించుటకు ఇక్కడ అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్నది. భవనాలు నిర్మించుటకు కూడా సరిపోను స్థలము ఉన్నది. ఈ విక్టోరియా మెమోరియల్ హోమ్ లో చదువుచున్న ఈ అనాథ పిల్లలు పదవ తరగతి తర్వాత బాల కార్మికులుగా మారకుండా తమ పై చదువులు కొనసాగించుటకు ఇంటర్, డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలు ఏర్పాటు చేసి, వృత్తి విద్యా కోర్సులు కూడా ప్రారంభించేలా చూడాలని ముఖ్యమంత్రి ని బాలల హక్కుల సంక్షేమ సంఘం కోరుతున్నదని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్, నాయకులు సూర్యపల్లి ఉమాదేవి, ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

### హమాలీ కూలీ రేట్లు పెంచాలని

# ఫ్రూట్ మార్కెట్ ఛైర్మన్‌కు వినతిపత్రం



**అబ్దుల్లాపూర్ మెట్, మే 7(జనం సాక్షి ):** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం బాటాసింగారం ఫ్రూట్ మార్కెట్ హమాలీలు, సీఐటీయూ ఆధ్వర్యంలో మార్కెట్ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డిని కలిసి హమాలీ కూలీ రేట్లు పెంచాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రంగారెడ్డి జిల్లా నాయకులు ఏర్పుల నర్సింహ మాట్లాడుతూ పండ్ల మార్కెట్‌లో సుమారు రెండు వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. గత నాలుగు సంవత్సరాల క్రితం మాత్రమే హమాలీ రేట్లు పెంచారని, అప్పటి నుండి జీవన వ్యయం గణనీయంగా పెరిగినా కూలీ రేట్లలో మార్పు చేయలేదని అన్నారు. భవిష్యత్తులో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి హమాలీ రేట్ల పెంపుపై నిర్ణయం తీసుకునే విధంగా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. హమాలీ కూలీ రేట్లపై యాజమాన్యం చర్చ జరిపి నిర్ణయించిన రేట్లు అమలు చేయాలని, లేని పక్షంలో 14 రోజుల అనంతరం సమ్మె బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చంద్రమోహన్, వీరన్న, వెంకన్న, ఎల్లయ్య, మసూద్, శంకర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### సౌర విద్యుత్ కేంద్రం డెమోను

# ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



**శామీర్ పేట్, మే 7(జనం సాక్షి )** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారంరోజు అలియాబాద్ రైతు వేదికలో రైతు వారోత్సవంలో భాగంగా రైతులకి పీఎం కూసుం ప్రాజెక్టులో భాగంగా వ్యవసాయ క్షేత్రాలలో సౌర విద్యుత్ కేంద్రాలు వాటి లాభాల గురించి వివరించారు . సౌర ఫలకలు వాటి పనితీరు రైతు లకి డెమో రూపంలో చూపించారు . ఈ కార్య క్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొన్నారు . ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. రైతులు ఈ అవకాశంను వాడుకొని కాలుష్యం నిర్మూలనకి తోడ్పడాలి అని అన్నారు. ఈ కార్య క్రమంలో అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష ,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు ,ఆర్ టి ఏ మెంబర్ జైపాల్ రెడ్డి , మూడుచింతల పల్లి మున్సిపల్ చైర్మన్ జామ్. రవి , సొసైటీ చైర్మన్ మధుకర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఐలయ్య,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భిక్షపతి , వార్డు కౌన్సిలర్ లు జస్వంత్ రెడ్డి,వెంకటేష్ జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ ,విద్యుత్ శాఖ అధికారులు ఎస్ఈ కరుణాకర్ బాబు , డి ఈ రాజు జాన్ , ఏడి ఈ అశోక్ రావు , ఏ ఈ వెంకట నారాయణ , మండల వ్యవసాయ అధికారి రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు సుధీర్ కుమార్, రవి యాదవ్ టి జి ఆర్ ఈ డి సి ఓ డిఎం వేణు గోపాల్ , ఫీల్డ్ ఆఫీసర్ ఓం ప్రకాశ్, పవన్ కుమార్, రైతులు సంజీవ్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, నరేందర్‌లు పాల్గొన్నారు.

# వేసవికాలంలో ఉపాధి హామీ కూలీలకు జాగ్రత్త వహించాలి !!

### ఓఆర్ఎస్ మజ్జిగ ప్యాకెట్లను అందజేసిన అత్తాపూర్ సర్పంచ్ మేకల సంతోష్ రెడ్డి



**నవాబుపేట్ మే 7 (జనం సాక్షి)** నవాబుపేట్ మండల పరిధిలోని అత్తాపూర్ గ్రామంలో జాతీయ ఉపాధి పనికి వెళుతున్న కూలీలకు గ్రామ సర్పంచ్ మేకల సంతోష్ రెడ్డి కూలీల దగ్గరికి వెళ్లి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అదేవిధంగా మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు ఆయన మాట్లాడుతూ. ఎండలు మండిపోతున్న వేసవికాలంలో వడదెబ్బ ప్రాణాంతకమైన పరిస్థితి అధిక ఉష్ణోగ్రతకు గురి కావడం వల్ల శరీర ఉష్ణోగ్రత నియంత్రణ వ్యవస్థ విఫలమై శరీర ఉష్ణోగ్రత 14 ఎఫ్ 40% సి కంటే ఎక్కువ దాటినప్పుడు వడదెబ్బ తగులుతుందని తెలియజేశారు అదేవిధంగా వడదెబ్బ వల్ల కలిగే నష్టాలు అధికంగా ఉంటాయని తీవ్రమైన అవయవ నష్టం మెదడు గుండె మూత్రపిండాలు, కండరాలు దెబ్బతింటాయని నాడీ వ్యవస్థపై ప్రభావం తీవ్రమైన తలనొప్పి కళ్ళు తిరగడం అయోమయం మాటలు తడబడి కోల్పోవడం జరుగుతుందని అన్నారు. గుండె వేగంగా కొట్టుకోవడం వికారం వాంతులు శ్వాస తీసుకోవడం ఇబ్బంది కలుగుతుందని తక్షణ చికిత్స అందకపోతే ప్రాణం పోయే అవకాశాలు చాలా ఉంటాయని గ్రామ సర్పంచ్ తెలియజేశారు. వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరారు. వడదెబ్బ తగిలిన వెంటనే చేపట్టవలసిన చర్యలు ప్రథమ చికిత్స చల్లని ప్రదేశాన్నికి తరలించడం బాధితులని వెంటనే ఎండలో నుంచి తప్పించి నీడలో లేదా చల్లటి మజ్జిగ పట్టించడం పట్టించడం శరీర ఉష్ణోగ్రతను తగ్గించడం తడిగుడ్డతో శరీరాన్ని తుడువాలి చల్లని నీటితో స్నానం చేయించాలి లేదా మెదడు చంకలలో ఐస్ ప్యాడ్ వాడాలి దుస్తులు వదులు వేయడం బిగుసుగా ఉన్న దుస్తులను తొలగించి తేలికపాటి దుస్తులు ఉంచాలి . ద్రవపదార్థాలు అందించడం స్పృహలో ఉంటే చల్లటి నీరు ఓఆర్ఎస్ కొబ్బరి నీళ్లు లేదా మజ్జిగ తాగించాలి వైద్యుల సలహా పరిస్థితి తీవ్రంగా ఉంటే స్పృహ కోల్పోతే వెంటనే సమీపంలో ఆసుపత్రి తరలించి తగిన చర్యలు చేపట్టాలని గ్రామ సర్పంచ్ తెలియజేశారు ఎక్కువ నీరు ద్రవపదార్థాలు నిమ్మరసం మజ్జిగ తీసుకోవాలని ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటే సమయంలో ఉదయం 11 సాయంత్రం 4 వరకు బయట తిరగకుండా ఉండడమే మంచిదని తేలికపాటి లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో. గ్రామ ఉప సర్పంచ్ పులేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ వార్డు మెంబర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ సమస్యలపై సీఎం సలహాదారికి వినతిపత్రం



**నిజాంపేట్ మే 7( జనం సాక్షి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యల పరిష్కారం అభివృద్ధి కొరకు గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు, రాజ్యసభ సభ్యులు వేంనరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ,టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

# పిఏసిఎస్ చైర్మన్‌గా తిరిగి బాధ్యతలు చేపట్టిన జయకృష్ణ

**బొంరాస్ పేట, మే 7 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గ గడువును హైకోర్టు తీర్పు ప్రకారం పొడిగించడంతో తిరిగి గతంలో పిఏసిఎస్ చైర్మన్ గా పనిచేసిన జయకృష్ణ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని, రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. హైకోర్టు తీర్పు మేరకు బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. బాధ్యతలు చేపట్టిన పిఏసిఎస్ చైర్మన్ జయకృష్ణను జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యులు నర్సింలు గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంజిల్ రెడ్డి ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం

## వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి

**బొంరాస్ పేట, మే 7(జనం సాక్షి):** పేదల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని మదనపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు పిట్ల కవిత నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ జయకృష్ణ,రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యులు నర్సింలు గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంజిల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమయ్య గౌడ్,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# రేనవేషన్ కమిటి కోసం దరఖాస్తుల ఆహ్వానం

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ



**తాండూరు మే 7(జనంసాక్షి )** తాండూరు పట్టణంలోని ప్రసిద్ధ దేవాలయం శ్రీ భావిగి భద్రేశ్వర దేవాలయ రేనవేషన్ కమిటి కోసం నోటిఫికేషన్ జారీ అయ్యింది.బుధవారం ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు దేవాలయ ఈఓ తెలిపారు. దేవాదాయ శాఖ చట్టం మేరకు రేనవేషన్ కమిటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఫారాలను భర్తీ చేసి దేవాదాయ శాఖకు దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.

# మొండి గౌరెల్లి గ్రామంలో భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

## యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి



**యాచారం, మే 7(జనం సాక్షి )** యాచారం మండల పరిధిలోని మొండిగౌరెల్లి గ్రామంలో ఎలాంటి అక్రమాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని యాచారం సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపారు.గురువారం గ్రామంలోని రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు పంతాలకు పోకుండా అర్హులైన రైతులందరికీ న్యాయం జరిగే విధంగా సర్వేను నిర్వహించాలన్నారు.ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ అర్హులైన రైతులకు అన్యాయం చేయవద్దని తెలిపారు.ఈ విషయాన్ని నాయకులు ప్రజాప్రతినిధులు అర్థం చేసుకొని సహకరించాలని కోరారు.నకిలీలను గుర్తించాలని గ్రామంలోని కొంతమంది దొంగ పట్టాలు తీసుకున్నారు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రామకృష్ణ, గ్రామ సర్పంచ్ కొలను రమాదేవి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ బడే కుమార్, ఎస్సై మధు కుమార్, జిపిఓ భాస్కర్, వార్డు సభ్యులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ముడిమ్యాల సహకార సంఘ చైర్మన్ బాధ్యతలు చెప్పట్టిన గోనె ప్రతాప్ రెడ్డి



**చేవెళ్ల, మే 07 (జనంసాక్షి)** సహకార సంఘ పాలకవర్గం సభ్యులకు పదవి కాలం మరో ఆరు నెలలు పొడిగించిన సందర్భంగా సంఘ పాలకవర్గ సభ్యులకు రీ అపాయింట్మెంట్ ఆర్డర్ అందజేస్తూ గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధి చేయుటకు మరో ఆరు నెలలు గడుగు లభించినందుకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా రైతులకు సేవలు అందించడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో సంఘ వైస్ చైర్మన్ మల్లేష్, డైరెక్టర్లు పడాల రాములు, రాఘవరెడ్డి, సునీల్ చారి, శివకుమార్ రెడ్డి, మాధవరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, శివరాజ్, నరేందర్, ఉపేందర్ సింగ్, లక్ష్మయ్య, బాలమ్మ, సంఘ సీఈవో భరత్ కుమార్, సిబ్బంది, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, జంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# వేసవికాలంలో ఎల్లకొండ గ్రామ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

## గ్రామ సర్పంచ్ కావలి కొండల్ యాదవ్



నవాబు పేట్ మే 7( జనం సాక్షి) వేసవికాలం ఎండలు అధికంగా కో డుతున్న సందర్భంగా నవాబుపేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామంలోని వివిధ ప్రజలందరూ ఈ మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలి అని గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్ గురువారం పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పిల్లలందరినీ బావిలో ఈతలు కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్త తీసుకోవాలని ఆమె అన్నారు. ఎండలు అధికంగా ప్రజలు పడిపోయే స్థితిలో ఎండలు కొడుతున్న సందర్భంగా గ్రామస్తులు పెద్దలు అమ్మలు అక్కలు అన్నలు పొలం పనులకువెళ్లి చేసే పనులు చెట్ల కింద ఉండి పనులు చేసుకున్నట్లయితే ప్రజలు హాయిగా చెట్ల కింద నీడలో ఉండాలని ఆమె అన్నారు. గ్రామంలోని ప్రజలందరికీ నీళ్ల సమస్య లేకుండా ఎల్లవేళలా గ్రామం పంచాయతీ కార్యాలయం వద్దకు వచ్చి ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకోవట్టినట్లయితే గ్రామంలోని నీటి సమస్య అధికంగా ఉన్న సందర్భంగా తీర్చి దిద్దుతానని ఆయన అన్నారు. గ్రామంలోని పార్వతి పరమేశ్వరరావు మందిరం వద్ద, సి సీ,కెమెరాలు, మంచినీటి నల్లాలు,వీధి దీపాలు, సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ, మంచినీటి సమస్య, డ్వాక్రా భవనము, అంగన్వాడి భవనం, పంచాయతీ కార్యాలయాన్ని రూపురేఖలు మార్పులు చేస్తామన్నారు. గ్రామంలోని ప్రజలందరికీ సమస్యలు లేకుండా పూర్తి చేస్తామన్నారు, ప్రభుత్వం మంజూరు చేసిన బిల్డింగ్ పనులుపనులు యధావిధిగా సాగుతున్న సందర్భంగా డ్వాక్రా మహిళలకు కూర్చోవడానికి ఎక్కడ స్థలం లేని విధంగా ప్రభుత్వము మంజూరు చేసిన డ్వాక్రా భవనాన్ని తొందరలో పూర్తి చేసి రాక మహిళలకు అప్పజెప్పి ప్రభుత్వ అధికారులకు సమస్యను వారి వద్దకు తీసుకువెళ్లి అధికారులతో మాట్లాడి గ్రామ సమస్యలు తీరుస్తానని అన్నారు. గతంలో ఉన్నటువంటి సర్పంచులు ఎంపీటీసీలు ఇక్కడ పనులు అక్కడే పెండింగ్లో ఉన్నాయి. గ్రామంలోని ఏ పనులు చేసిన కొంత పని చేశారు కొంత పని వదిలివేశారు. గ్రామస్తుల సమాచారం మేరకు తాను సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించిన సందర్భంగా ధనవంతుగా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చడమే నా లక్ష్యం అంటూ సర్పంచి కొండల్ యాదవ్ పేర్కొన్నారు. గ్రామంలోని పెండింగ్ లో ఉన్న పనులని పూర్తి చేస్తామని ఆయన అన్నారు. ఎల్లకొండ గ్రామానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాల సమస్యలు పూర్తి అయ్యే విధంగా తాను ముందుకు వచ్చానని ఆయన అన్నారు. గ్రామంలోని పేద ప్రజలందరికీ అవసరమైన సమస్యలు తీర్చి దిద్దడానికి ముందుకు వచ్చానని అన్నారు. గ్రామస్తులంతా తనకు ఎల్లవేళల సహకరించినట్లయితే ఎల్లకొండ పార్వతి పరమేశ్వరుల ఆశీర్వాదాలతో గ్రామాన్ని పూర్తిగా అభివృద్ధి చేసి ఆదర్శ వంతంగా చేయడానికి ధనవంతు పూర్తిగా కృషి చేస్తానని అన్నారు.గ్రామాన్ని అంధకారంలోకి వెళ్లే విధంగా ధనవంతుగా కృషి చేస్తానన్నారు. ఎండాకాలం ఉన్న సందర్భంగా ఏది ఏమైనా గ్రామంలోని ప్రతి ఇంటికి మంచినీటి సమస్య లేకుండా తీర్చడమే ధనవంతు అని అన్నారు. గ్రామస్తులు అంత తనకు సహకరించినట్లయితే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన అన్నారు. బాల బాలికలందరూ వేసవికాలంలో ఇండనుండి వెళ్లకుండా ఇంటిలోన ఉండి చదువులపై దృష్టి పెట్టి అనుకున్న లక్ష్యాలను సాధించేవరకు విద్యార్థులు ఎండాకాలంలో చదువుపై దృష్టి పెట్టి చదువుకోవాలని ఆయన అన్నారు. బడికి వెళ్లే బాల బాలికలు అందరికీ తల్లిదండ్రులకు సహకారం బయటికి వెళ్లకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రం లో ,ఉప సర్పంచ్ రామచందర్ పంచాయతీ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి గ్రామం పెద్దలు యువజన సంఘాలను నాయకులు, డ్వాక్రా మహిళలు గ్రామస్తులందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

## సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య




**యాచారం, మే 7(జనం సాక్షి )** ధాన్యం కొనుగోలు కేంద్రంలో కనీస సౌకర్యాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య విమర్శించారు. గురువారం చింతపట్ల గ్రామంలోని దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం పార్టీ బృందం సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు కష్టపడి పండించిన వరి పంటను ఆరబోసుకోవడానికి స్థలం లేక నాన్న ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతుల నుండి సేకరిస్తున్న ధాన్యంను కూడా బస్తా కు మూడు కిలోల తరుగు తీస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల నుండి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి నేటికీ ఇంతవరకు డబ్బులు రైతుల ఖాతాల్లో జల కాలేదని తెలిపారు. రైతులకు టోకెన్స్ ఇచ్చి తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున రైతులతో కలిసి ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు అంజయ్య, మండల కార్యవర్గ సభ్యులు అలంపల్లి జంగయ్య,చందు నాయక్, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బాలరాజు, తావు నాయక్, మండల కమిటీ సభ్యులు పి వెంకటయ్య, ఉడుతల జంగయ్య, కావలి జగన్, ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు కంబాలపల్లి జంగయ్య, భూషణ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల పజా ప్రభుత్వంతోనే సాధ్యం

## వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి



**బొంరాస్ పేట, మే 7 ( జనం సాక్షి):** పేదల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మదన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు పిట్ల కవిత నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ జయకృష్ణ, రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యులు నర్సింలు గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంజిల్ రెడ్డి, నాయకులు భీమయ్య గౌడ్ ,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

### మోమిన్‌పేట పిఏసిఏస్ చైర్మన్‌గా

## బావోజి రామచంద్రారెడ్డి ఎన్నిక



**మోమిన్ పేట మే 07 ( జనం సాక్షి)** మోమిన్ పేట పిఏసిఏస్ చైర్మన్ బావోజి రామచంద్ర రెడ్డి వైస్ చైర్మన్ గా లకం గారి జయమ్మ విట్టల్ రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పిఏసిఏస్ సీఈవో ఎం శేఖర్ డిసిసిబి బ్యాంకు మేనేజర్ నారాయణ రెడ్డి లు తెలిపారు గురువారం పిఏసిఏస్ కార్యాలయంలో డైరెక్టర్ల సమక్షంలో ఏకగ్రీవంగా నిన్నుకున్నారు బాబోజి రామచంద్రారెడ్డి గతంలో వైస్ చైర్మన్ గా పనిచేశారు ప్రస్తుతం చైర్మన్గా కొనసాగిన బండ విష్ణువర్ధన్ రెడ్డి టేకులపల్లి గ్రామ సర్పంచ్గా ఎన్నికవ్వడంతో చైర్మన్ ఎన్నిక ప్రభుత్వ ఆదేశానుసారం కొన్ని రోజులు ప్రత్యేక అధికారి పాలన తాగించాక రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ సహకార సంఘాలకు ప్రస్తుతం ఉన్న పాలకవర్గాన్ని కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు అందుకు అనుగుణంగా నూతన చైర్మన్గా బావోజి రామచంద్రారెడ్డి వైస్ చైర్మన్ గా లకం గారి జయమ్మ విట్టల్ రెడ్డి నీ ఎన్నుకున్నారు అనంతరం డిసిసిబి బ్యాంకు మేనేజర్ నారాయణ రెడ్డి పిఏసిఏస్ సీఈవో శేఖర్ కొత్త పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల డైరెక్టర్లు పిఏసిఏస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సమస్యలు మీవి పరిష్కారం మావంతు

### 24 వ వార్డు కౌన్సిలర్ పోలీస్ బాలకృష్ణారెడ్డి



**తాండూరు మే 7(జనంసాక్షి)** వార్డులో నెలకొన్న సమస్యలు తమ దృష్టికి తీసుకోస్తే పరిష్కారానికి కృషి చేస్తానని 24వ వార్డు కౌన్సిలర్ పోలీస్ బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు.తాండూరు పట్టణం 24వ వార్డులో ని ప్రభుత్వ పాఠశాల దగ్గర కల్వర్టుపై ఉన్న బెడ్ మరమత్తులకు గురై ఇనుప కడ్డీలు పైకి తేలి ఫోర్ వీలర్స్ వాహనాలు వెళ్లడానికి ఇబ్బందికరంగా మారడంతో వార్డ్ ప్రజలు కౌన్సిలర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే స్పందించారు.ఈ సందర్భంగా 24వ వార్డు కౌన్సిలర్ పోలీస్ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ సొంత నిధులతో తాత్కాలిక మరమ్మతులు చేయించడం జరిగిందని తెలిపారు. వార్డులో నెలకోన్న సమస్యలు తమ దృష్టికి తీసుకోస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రజలకు ప్రతి నిత్యం అందుబాటులో ఉంటానని వెల్లడించారు.సమస్యలు ఎవైనా సమస్య పరిష్కారమార్గం చూపుతానని తెలిపారు.

### మృతురాలి కుటుంబానికి గ్రామ సర్పంచ్ ఆర్థిక సహాయం



**మర్పల్లి మే 07 (జనంసాక్షి)** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని మల్లికార్జునగిరి గ్రామం లో గౌండ్ల శామమ్మ మరణించింది. ఇట్టి విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ పట్నం భాగ్య అశోక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన వంతుగా అంత్యక్రియల నిమ్మితం 5000/-రూపాయలు ఇవ్వడం జరిగింది ఇయొక్క కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సత్యనారాయణ, మాజీ మహిళ అధ్యక్షురాలు ఈశ్వరమ్మా, వార్డ్ మెంబర్స్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

## వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్‌తో రైతులకు ఆర్థిక భరోసా

### నవాబుపేట్ మండల అగ్రికల్చర్ అధికారి జ్యోతి
### మండల విద్యుత్ అధికారి శ్రీకాంత్ రెడ్డి



**నవాబుపేట్ మే 7( జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా అమలు చేస్తున్న పీఎం కోసం కాంపోనెంట్ పథకం ద్వారా మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం కింద నీదేశించబడిన గ్రామాల్లోని ప్రతి వ్యవసాయ పంపుసెట్లకు 7.5 వాట్ల సామర్థ్యంతో కూడిన ఏర్పాటు చేయబడుతుంది. మండల అధికారులు మాట్లాడుతూ. సామర్థ్యం 7.5 కిలోవాట్ల సోలార్ పవర్ ప్లాంట్. సాంకేతిక అత్యుత్తమ నాణ్యత కలిగిన సోలార్ ప్యానెల్స్ ను మౌంటింగ్ స్ట్రక్చర్ ఎర్తింగ్ ఇతర అవసరమైన పరికరాలు సమకూర పడతాయని తెలిపారు రైతులకు అవసరమయ్యే విధంగా సబ్సిడీ కింద ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ప్రతి రైతు తమ భూమిలో మట్టి పరిశీలన చేసుకోవాలని ఏవో జ్యోతి పేర్కొన్నారు అదేవిధంగా భూమిలో యూరియా మసాలాతో కాకుండా స్థైల్ మట్టితో పరిశీలిస్తే పంటలు అధికంగా పండే విధంగా చేయవచ్చని ఏవో జ్యోతి తెలిపారు. వ్యవసాయ పంపు చెట్టు ఉపయోగిస్తున్న సమయంలో ఉత్పత్తి అయ్యే అదనపు సోలార్ విద్యుత్ అలాగే పంపుశెట్టి ఉపయోగం లో లేని సమయంలో ఉత్పత్తి అయ్యే మొత్తం సోలార్ విద్యుత్ గ్రిడ్ కు పంపబడుతుందని ఈ వివరాలు డిస్కం ఏర్పాటుచేసిన మీటర్లు నమోదు చేయబడతాయి ఆ విద్యుత్ డిస్కాంట్ కొనుగోలు చేయడం ద్వారా రైతులకు సంవత్సరం పొడుగునా అదనంగా ఆదాయం పొందే అవకాశం కల్పిస్తుందని తద్వారా రైతులకు దీర్ఘకాలిక ఆర్థిక పద్ధతి కలుగుతుందని తెలియజేశారు. సోలార్ ప్యానల్స్ 10 అడుగుల ఎత్తున నిర్మాణంపై అమర్చబడతాయి అందువల్ల పానెల్స్ కింద ఉన్న స్థలాన్ని రైతులు తమ అవసరాలకు అనుగుణంగా



వినియోగించుకోవచ్చని విద్యుత్ అధికారి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు అదేవిధంగా ఐదు సంవత్సరాల వరకు ఉచిత సేవలు సోలార్ సిస్టం ఏర్పాటు చేసిన తర్వాత ఐదు సంవత్సరాల పాటు ఏవైనా మలమ్మతులు లేదా నిర్వాహన అవసరమైతే సంబంధిత కంపెనీ ఉచితంగా నిర్వహిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నవాబు పేట్ సర్పంచ్ గాజుల గూడెం నరసింహారెడ్డి, అత్తాపూర్ సర్పంచ్ మేకల సంతోష్ రెడ్డి, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ ప్రభాకర్, పాండురంగారెడ్డి, లింగంపల్లి ఉపసర్పంచ్ ప్రవీణ కుమార్, మండల అగ్రికల్చర్ అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ గ్రామాలఉప సర్పంచ్లు, ఆదర్శరైతులు,అధికారులు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెద ప్రజల గుండెల్లో చందు మహారాజ్ చిరస్మరణీయులు



**తాండూరు మే 7( జనంసాక్షి)** పెద ప్రజల గుండెల్లో చందు మహారాజ్ చిరస్మరణీయుడని నాయకులు పేర్కొన్నారు.గురువారం తాండూరు పట్టణం విలియం మూన్ చౌరస్తా వద్ద చందు మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి వర్ధంతిని జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బాతుల నాగరాజు ఆధ్వర్యంలో పలువురు నాయకులు వర్ధంతిలో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్ రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్, చందు మహారాజ్ కుమారుడు ఎం నరేష్ మహారాజ్, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కుమారుడు అవినాష్ రెడ్డి తదితరులు చందు మహారాజ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ మంత్రి చందూమహారాజ్ తాండూరు ప్రజల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ప్రజల మనసుల్లో ఆయన చిరస్మరణీయుడుగా నిలిచారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాళికా దేవి దేవాలయ చైర్మన్ పి. బస్వరాజ్, మాజీ వైస్ చైర్మన్ ఎంఎ ఆలీం, మాజీ ఫ్లోర్ లీడర్ లింగదలి రవికుమార్, పట్టణ మాజీ అధ్యక్షుడు హబీబ్ లాల, నాయకులు సర్దార్ ఖాన్, బాతుల వెంకటయ్య, సత్యమూర్తి, భీమ్ శంకర్, సుదర్శన్ గౌడ్, భగవాన్, కౌన్సిలర్లు, నేతలు తదితరులు పాల్గొన్నారు.

## బంట్వారం వివోఎలా

### ఈనెల 18న సమ్మె నోటీసు అందజేత



**బంట్వారం మే 7 (జనం సాక్షి)**బంట్వారం మండల కేంద్రం లోని(వివో ఏ)ల తమ సమస్యల పరిష్కారం కోసం ఏపీఎం ఆనందంకు సమ్మె నోటీసు అందజేశారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈనెల 18 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక శాంతియుత సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. కనీస వేతనం రూ.20వేలుగా నిర్ణయించడం, (ఎస్ ఈ ఆర్ పి) ఉద్యోగులుగా గుర్తింపు, పదోన్నతులు, ఆరోగ్య బీమా, ట్యాబ్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మచ్చేందర్ సుభాశ్, మహేందర్, మొల్లప్ప, ప్రవీణ్, ఆశీ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గృహప్రవేశానికి హాజరైన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**మోమిన్ పేట మే 07 (జనం సాక్షి)** కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రవీణ్ కుమార్ గౌడ్ గృహప్రవేశానికి గురువారం తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు అదే విధంగా గ్రామంలో మరో కార్యకర్త పులుగు పెంటయ్య ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పూర్తిగా ఇందిరమ్మ ఇల్లును కూడా స్పీకర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో నిరుపేదల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని నిండు లేని లబ్ధిదారులందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి వారి వారి కళ్ళల్లో ఆనందం కనిపిస్తుంది మండలంలో దాదాపు 80 శాతం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పూర్తయిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సీనియర్ నాయకుడు ఎం నరోత్తం రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నే శంకర్ యాదవ్ వెల్చల్ సర్పంచ్ కావలి శ్రీనివాస్ విజయకుమార్ ప్రవీణ్ కుమార్ గౌడ్ రాఘవేందర్ రెడ్డి సంజీవరెడ్డి కిరణ్ కుమార్ వార్డు సభ్యులు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

### శంకర్ పల్లి సహకార సంఘం చైర్మన్‌గా

## బద్ధం శశిధర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**శంకర్ పల్లి, మే7(జనం సాక్షి)** తెలంగాణ హైకోర్టు తీర్పు ప్రకారం పాత పాలకవర్గాల కు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది.జిల్లా జాయింట్ రిజిస్టర్ ఆదేశాల మేరకు శంకరపల్లి సహకార సంఘం చైర్మన్ గా బద్దం శశిధర్ రెడ్డి వైస్ చైర్మన్ గా సంజీవరెడ్డి మరియు సభ్యులు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.కాగా ఇటీవల ప్రభుత్వం సహకార సంఘాల పాలకవర్గాల పదవులను రద్దు చేస్తూ సహకార సంఘాల అధికారులకు పర్సని ఇంచార్జిలుగా బాధ్యతలు అప్పగించారు.కొందరు కోర్టుకు వెళ్లడంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు ఇస్తూ తిరిగి పాత వారికే బాధ్యతలు అప్పగించాలని కోర్టు ఇచ్చిన సూచన మేరకు జిల్లా జాయింట్ రిజిస్టర్ సహకార సంఘాలకు ఆదేశాలు జారీ చేశారు. భాగంగా ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు మరింత సేవలు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. పాలకవర్గ సభ్యులకు శంకర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి,మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వాసుదేవ్ కన్నా, మాజీ సర్పంచ్ శ్రీధర్, బీసీ నాయకులు శ్రీనివాస్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు శ్రీనాథ్ గౌడ్ మరియు రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యం

**మోకిలా సీఐ శ్రీనివాస్ రెడ్డి**



**శంకర్ పల్లి, మే 7(జనం సాక్షి)** శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, మరియు ప్రజల్లో భద్రతాభావం పెంపొందించే ఉద్దేశంతో మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు, అనుమానితులకు సిఐ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రతి ఒక్కరి కదలికలపై పోలీసుల నిరంతర నిఘా ఉంటుందని,మళ్లీ నేరాలకు పాల్పడితే రౌడీ సీట్లు బలోపేతం చేసి చట్టపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలు, బెదిరింపులు,అసభ్య పోస్టులు లేదా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదని, పాత నేరస్తులు తమ జీవనశైలిని మార్చుకొని బాధ్యతాయుతంగా పౌరులుగా మారాలని, పోలీసులతో సహకరించాలని సూచించారు.రాత్రి వేళల్లో అనుమాస్పదంగా సంచరించరాదని,ఏదైనా సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,రౌడీ షీటర్లు, అనుమానిత వ్యక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## విఓఏల సమ్మె నోటీసు అందజేత



**దోమ మే 07 జనం సాక్షి..**దోమ మండలంలోని వి ఓ ఏ లు తమ సమస్యల పరిష్కారం కోసం దోమ మండల ఏపీఎం శోభ కు సమ్మె నోటీసు అందజేశారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈనెల 18 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక శాంతియుత సమ్మె చెప్పట్టనున్నట్లు తెలిపారు. కనీస వేతనం 20,000/- వేల రూపాయలు నిర్ణయించాలి. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తింపు పదోన్నతులు ఆరోగ్య భీమా, ట్యాబ్ సౌకర్యం, కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దోమ మండల వి ఓ ఏ లు తదితరులు పాల్గొన్నారు....

### సమస్యలు పరిష్కరించాలని జలమండలి ఎండికీ

## వినతిపత్రం అందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**కాప్రా, మే 7 (జనం సాక్షి) :** చర్లపల్లి డివిజన్ లోని ఐజీ కాలనీ ప్రజలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న డ్రైనేజ్ సమస్యపై పరిష్కరించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. అశోక్ రెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 2009 సంవత్సరంలో జేఎన్ఎన్‌యుఆర్ఎం పథకం కింద సుమారు 1200 ఇళ్లు నిర్మించిన ఐజీ కాలనీలో అప్పట్లో ఏర్పాటు చేసిన డ్రైనేజ్ వ్యవస్థ ప్రస్తుతం పూర్తిగా దెబ్బతిన్నదని తెలిపారు. దీనివల్ల మురుగు నీరు రోడ్లపైకి పొంగిపొర్లుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నదని, ఆరోగ్య సమస్యలు కూడా ఉత్పన్నమవుతున్నాయని వివరించారు.ఈ సమస్య పరిష్కారం కోసం కాలనీ వాసులు పలుమార్లు జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారులను సంప్రదించినప్పటికీ, శాఖల మధ్య బాధ్యతల విషయంలో స్పష్టత లేకపోవడంతో ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఐజీ కాలనీలో తక్షణమే కొత్త డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయడానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు.ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరగా వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు.వెంటనే ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు వాటర్ వర్క్స్ ఈడి పంకజ గారిని కలవగా ఆమె త్వరలోనే పనులను మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరీ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### పరేడ్ గ్రౌండ్‌లో జరిగే సభను

## బీజేపీ శ్రేణులు విజయవంతం చేయండి

**మహా హారతి కార్యక్రమంలో పాల్గొన్న**
**బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి స్వర్ణలత రెడ్డి**



**మహేశ్వరం,మే7(జనంసాక్షి):** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో ఈనెల 10 వ తేదీన జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభను బీజేపీ శ్రేణులు విజయవంతం చేయాలని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి స్వర్ణలతా రెడ్డి అన్నారు.గురువారం మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీశివలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మహా హారతి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బూత్ స్థాయి కార్యకర్తలందరూ తమ కుటుంబ సభ్యులతో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు యాదిష్, మహిళ నాయకులు ఆదిలక్ష్మి, మహేశ్వరి, పావని, సుగుణ,అస్లీ,యశోద,నాయకులు కుండే వెంకటేష్, యాదయ్య గౌడ్, వెంకటేష్ గౌడ్, దేశ్యా నాయక్,పాండు నాయక్,రఘువీర్, ఎర్ర పాండు,మాధవ్, కృష్ణ నాయక్, పలు గ్రామాల బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాసన్ నగర్‌లో సెల్ఫ్ ఎన్యుమరేషన్ పూర్తి



**ఖైరతాబాద్ , మే07, (జనం సాక్షి ) :** జనాభా గణన -- 2027 కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సె ల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియలో ప్రశాసన్ నగర్ జనర ల్ సెక్రటరీ, ఐఏఎస్ అధికారి జోసెఫ్ రేమండ్ పీట ర్ పాల్గొని తన స్వీయ గణన ప్రక్రియను పూర్తి చేశా రు.ఈ సందర్భంగా జీహెచ్ఎంసి అధికారి సాయి కిరణ్ మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్‌లో పాల్గొని తమ కుటుంబ వివరా లను సక్రమంగా నమోదు చేసుకోవాలని కోరారు. ఖచ్చితమైన జనాభా గణాంకాలు ప్రభుత్వ సంక్షే మ పథకాల అమలు, మౌలిక వసతుల అభివృద్ధి మరియు భవిష్యత్ ప్రణాళికలకు ఎంతో ఉపయో గపడతాయని తెలిపారు.ఐఏఎస్ అధికారి స్వ యంగా ఈ ప్రక్రియలో పాల్గొనడం ద్వారా స్థానిక ప్రజల్లో అవగాహన పెరిగిందని, మరింత మంది ముందుకు వచ్చి సెల్ఫ్ ఎన్యుమరేషన్ పూర్తి చే యాలని అధికారులు సూచించారు. ప్రజల భాగ స్వామ్యంతోనే సమగ్ర జనాభా గణన విజయవం తం అవుతుందని పేర్కొన్నారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

### సర్పంచ్ కె. రజిత భాస్కర్ గౌడ్

**దోమ మే 07 జనం సాక్షి..**వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన సంగిని ఎల్లప్ప గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.ఇనాపూర్ సర్పంచ్ కె. రజిత, భాస్కర్ గౌడ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల తక్షణ అవసరాల నిమిత్తం కొరకై ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మానస సాయిలు, వెంకటేశం, బహుజన ఉద్యమకారుడు గార్లపల్లి మల్లన్న, వెంకటయ్య, వార్డు మెంబర్ భీమయ్య, చంద్రయ్య, మొగులయ్య, ఏర్పుల మైబు, సాయిలు, నర్సప్ప, వెంకటయ్య, తదితరులు గ్రామస్తులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఈనెల 10న ప్రధాని మోడీ బహిరంగ సభను దిగ్విజయం చేయండి



**శేరిలింగంపల్లి, మే 07 (జనంసాక్షి) :** ఈనెల 10వ తేదీన భారత ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ కు విచ్చేస్తున్నందున ప్రతి బిజెపి కార్యకర్త, తెలంగాణ బిడ్డ కులమతాలకతీతంగా, పార్టీలకతీతంగా బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని హఫీజ్పేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు కైతాపురం జితేందర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఆయన మదీనాగూడ డివిజన్ పరిధిలో ప్రధాని మోడీ సభను దిగ్విజయం చేయాలని కోరుతూ విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా హుడా కాలనీ పార్క్, ప్రొఫెసర్ జయశంకర్ పార్క్, పీజేఆర్ స్టేడియం తదితర ప్రాంతాలలో పర్యటిస్తూ వాకర్స్ సభ్యులకు మరియు స్థానిక ప్రజలకు కైతపురం జితేందర్ సభ ఆహ్వాన పత్రికలను పంపిణీ చేయడం జరిగింది. తప్పకుండా ప్రతి ఒక్కరూ సికింద్రాబాద్ లో జరగనున్న ప్రధాని మోడీ బహిరంగ సభకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు జాతీయ భావాన్ని చాటి భారతీయుల ఐక్యత ద్వారా దేశద్రోహులకు, పొరుగునున్న ఉగ్రవాద మూకలకు బలమైన సందేశాన్ని అందించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ కౌన్సిలర్ రమణయ్య, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, డివిజన్ బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు నరసింహ యాదవ్, డివిజన్ బీజేపీ నాయకులు రామచంద్ర యాదవ్, రామ్ మోహన్, బీజేవైఎం హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు మహేష్ గౌడ్, బీజేవైఎం హఫీజ్ పేట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బాలరాజు, బీజేపీ నాయకులు దేవా, లోకేష్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లోకి కార్ల్ టన్ లగ్జరీ ఫర్నిచర్ ఎంట్రీ

### ఈబీజీ గ్రూప్‌తో భాగస్వామ్యం

### 300 నగరాల్లో 600 షోరూమ్‌ల లక్ష్యం




**సికింద్రాబాద్ (జనంసాక్షి):** భారతీయ హోమ్ ఇంటీరియర్స్ రంగంలో గ్లోబల్ బ్రాండ్ అడుగుపెట్టింది. బ్రిటీష్ లైఫ్‌స్టైల్ బ్రాండ్ కార్ల్ టన్ లండన్ ఈబీజీ గ్రూపు భాగస్వామ్యం కుదుర్చుకుని కార్ల్ టన్ లగ్జరీ ఫర్నిచర్ ను భారత మార్కెట్‌లో ప్రవేశపెట్టింది. సస్టైనబిలిటీ, దీర్ఘకాలిక వినియోగం, సర్క్యులర్ ఎకానమీ లక్ష్యాలతో ఈ కొత్త వ్యాపారాన్ని ప్రారంభించినట్లు సంస్థలు వెల్లడించాయి. ఈ మేరకు బేగంపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈబీజీ గ్రూప్ సీఈఓ డాక్టర్ ఇర్ఫాన్ ఖాన్ మాట్లాడుతూ... ఫ్రాంచైజీ ఆధారిత మోడల్‌తో వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 300 ప్రధాన నగరాల్లో 600 షోరూమ్‌లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఈ యేడాది చివరినాటికి దేశవ్యాప్తంగా 50 నుంచి 60 సెంటర్లు ఏర్పాటు చేస్తామని మరో ఏడాదిలో వంద కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ఇందుకోసం ఫ్రాంచైజీ భాగస్వాముల ద్వారా సుమారు రూ.1,800 నుంచి రూ.2,000 కోట్ల పెట్టుబడులు సమీకరించనున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా దాదాపు 12 వేల ఉద్యోగాలు సృష్టించబడనున్నాయని తెలిపారు. తక్కువకాల వినియోగం నుంచి దీర్ఘ కాలిక వినియోగ దిశగా ఫర్నిచర్ రంగాన్ని మళ్లించాలనుకుంటున్నామని చెప్పారు. 10 నుంచి 15 ఏళ్లు నిలిచే ఉత్పత్తులతో పాటు బైబ్యాక్, రీఫర్బిష్‌మెంట్ వంటి సేవలు అందించనున్నాం అని తెలిపారు. ఈ భాగస్వామ్యాన్ని కార్ల్ టన్ లండన్ వ్యవస్థాపకుడు కార్ల్ విర్క్ ఆవైన్ ద్వారా డాక్టర్ ఇర్ఫాన్ ఖాన్ సమక్షంలో ప్రకటించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఓంకార్ నావ్గే, గణేష్ కుమార్, రంజిత,సత్య వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ ప్రజల 17 ఏళ్ల నిరీక్షణకు తెర

### సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం



**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మే 07 (జనంసాక్షి)** : మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ ప్రజల 17 ఏళ్ల నిరీక్షణకు తెరపడనుంది. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రైల్వే ఫ్లైఓవర్ పనులను పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందడుగు వేసింది. పనుల నిమిత్తం ప్రభుత్వం రూ. 4.11 కోట్లు విడుదల చేయడంతో స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఘట్కేసర్ మండల కేంద్రంలోని పెండింగ్ రైల్వే బ్రిడ్జి పనుల కోసం నిధులు మంజూరైన నేపథ్యంలో.. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ నేతృత్వంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ నాగన్నగారి ప్రీతమ్ ముఖ్య అతిథిగా హాజరై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాగన్నగారి ప్రీతమ్ మాట్లాడుతూ... గత 17 ఏళ్లుగా పాలకులు మారినా ఈ బ్రిడ్జి పనులు పూర్తి కాలేదు. కానీ, ప్రజల ఇబ్బందులను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి గారు వెంటనే నిధులు విడుదల చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మొదలైన ఈ పనులు, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పూర్తవుతాయి. రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వంతెన పనులు పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు తొలగి, ప్రయాణం సులభతరం అవుతుందని ఘట్కేసర్ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# ఆపరేషన్ సిందూర్ గట్టి సమాధానం



జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో నిరపరాధ పౌరులపై జరిగిన దారుణమైన ఉగ్రదాడి తరువాత ఈ ఆపరేషన్ ప్రారంభించబడింది. అమాయక ప్రజలను ఉగ్రవాదులు క్రూరంగా హత్య చేయడం దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. కుటుంబాలతో విహారయాత్రకు వెళ్లిన సాధారణ ప్రజలపై జరిగిన ఈ దాడి ప్రతి భారతీయుడి హృదయాన్ని కలచివేసింది. ఆ సమయంలో భారత్ ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుంది. నిరపరాధ భారతీయుల రక్తాన్ని కార్చే ఉగ్రవాదాన్ని ఇకపై సహించబోమని, ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సాయుధ దళాలు అపార ధైర్యం, క్రమశిక్షణ, సమన్వయంతో పనిచేశాయి. భారత సైన్యం, భారత వైమానిక దళం, భారత నౌకాదళం కలిసి ఉగ్రవాద శిబిరాలు, వారి మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకొని సమర్థవంతమైన చర్యలు చేపట్టాయి.

ప్రత్యేకంగా భారత వైమానిక దళం పైలట్లు అసాధారణ సాహసం ప్రదర్శించారు. ఆధునిక సాంకేతికత, ఖచ్చితమైన సమాచారంతో శత్రు స్థావరాలపై విజయవంతమైన దాడులు నిర్వహించారు. భారత దళాల వేగం, ప్రణాళిక, దాడుల ఖచ్చితత్వం చూసి శత్రువులు భయాందోళనకు గురయ్యారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రి దేశానికి ధైర్యం, నమ్మకం కలిగించే విధంగా ముఖ్యమైన పాత్ర పోషించారు. ప్రత్యేకంగా మహిళా అధికారిణులు ముందుండి దేశానికి సమాచారం అందించడం ప్రతి భారతీయుడికి గర్వకారణంగా మారింది. వారి ధైర్యం, క్రమశిక్షణ మరియు దేశభక్తి ఆధునిక భారత శక్తిని ప్రపంచానికి చూపించింది. సాయుధ దళాల్లో ధైర్యానికి, దేశభక్తికి లింగభేదం లేదని ఆపరేషన్ సిందూర్ మరోసారి ప్రపంచానికి నిరూపించింది.

ఈ ఆపరేషన్ ప్రపంచానికి ఒక స్పష్టమైన సందేశం ఇచ్చింది. భారత్ శాంతిని కోరుకుంటుంది. కానీ భారత ప్రజలపై దాడి జరిగితే, దేశం గట్టిగా ధైర్యంగా ప్రతిస్పందిస్తుంది. ఆపరేషన్ సిందూర్ దేశ ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచింది. మన సాయుధ దళాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా దేశ రక్షణ కోసం సిద్ధంగా ఉన్నాయని మరోసారి నిరూపించాయి. ఈ సందర్భంగా దేశాన్ని రక్షిస్తున్న మన సైనికులకు, పైలట్లకు, గూఢచారి విభాగాలకు, భద్రతా సిబ్బందికి మనమందరం హృదయపూర్వక వందనాలు తెలియజేద్దాం. పహల్గామ్ దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక పౌరులకు ఘన నివాళులు అర్పిద్దాం. వారి త్యాగం ఎప్పటికీ మరువలేనిది. మనమందరం ఐక్యంగా నిలబడి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాలి. దేశ రక్షణలో ఉన్న మన సైన్యానికి ఎల్లప్పుడూ మద్దతుగా ఉండాలి.

**కర్నల్ (డా.) ఎస్. శ్రీనివాసరావు, పీహెచ్‌డీ (విరమణ)**
**కన్వీనర్, తెలంగాణ బీజేపీ మాజీ సైనిక విభాగం**

# మండలానికో గ్రంథాలయం సమాజానికి విజ్ఞానం

గ్రంథాలయం అనేది కేవలం పుస్తకాలు ఉంచే స్థలం మాత్రమే కాదు, అది జ్ఞానం, విజ్ఞానం, ఆలోచన, సంస్కృతి, వ్యక్తిత్వ వికాసానికి మూలాధారం. ఒక దేవాలయం ఆత్మను శుద్ధి చేస్తే, గ్రంథాలయం మనిషి మేధస్సును శుద్ధి చేస్తుంది. అందుకే గ్రంథాలయాన్ని "జ్ఞాన దేవాలయం"గా అభివర్ణిస్తారు. గ్రంథాలయాలు సమాజంలో ఉన్నతమైన ఆలోచనలకు నాంది పలుకుతాయి. మంచి పుస్తకాలు చదివినప్పుడు మన ఆలోచనలలో మార్పు వస్తుంది, దృష్టికోణం విస్తృతమవుతుంది. వ్యక్తిగత అభివృద్ధి నుండి సామాజిక బాధ్యత వరకు ప్రతి అంశంలో పుస్తకాలు మనకు మార్గదర్శకాలు అవుతాయి. ఈ రోజుల్లో యువత ఎక్కువగా డిజిటల్ పరికరాలపై ఆధారపడుతోంది. అయితే లోతైన జ్ఞానం, ఏకాగ్రత, విశ్లేషణాత్మక ఆలోచన పెంపొందించడానికి పుస్తక పఠనం అవసరం. గ్రంథాలయాలు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, సమాచారాన్ని అందిస్తాయి. ఉపాధి అవకాశాల కోసం సిద్ధమవుతున్న యువతకు గ్రంథాలయాలు ఒక మార్గదర్శక కేంద్రంగా పనిచేస్తాయి. అక్కడ లభించే సమాచారం, పుస్తకాలు, పత్రికలు వారి లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషిస్తాయి. వృద్ధులకు గ్రంథాలయం ఒక మంచి స్నేహితుడిలా ఉంటుంది. కాలక్షేపం కోసం మాత్రమే కాదు, ప్రపంచంలో జరుగుతున్న పరిణామాలు, సామాజిక పరిస్థితులు తెలుసుకోవడానికి కూడా ఇది ఒక వేదిక. పత్రికలు, మ్యాగజీన్లు చదవడం ద్వారా వారు సమాజంతో అనుసంధానమై ఉంటారు. గ్రంథాలయాలకు వెళ్ళడానికి రైతులను ప్రోత్సహిస్తే ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెరుగుతుంది పంటల సాగు, ఎరువులు, విత్తనాలపై సరైన సమాచారం లభిస్తుంది ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, రుణాల వివరాలు తెలుసుకుంటారు, మార్కెట్ ధరలు, ఎగుమతి అవకాశాలపై సమాచారం అందుతుంది ప్రకృతి వైపరీత్యాల సమయంలో




జాగ్రత్తలు తెలుసుకోవచ్చు, పశుపోషణ, చేపల పెంపకం వంటి అనుబంధ రంగాలపై జ్ఞానం పెరుగుతుంది రైతు విజయ గాథలు చదివి ప్రేరణ పొందుతారు, యువ రైతుల్లో సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతుంది వ్యవసాయ నిపుణుల సలహాలు పుస్తకాల ద్వారా పొందవచ్చు గ్రామీణ ప్రాంతాల్లో చదివే అలవాటు, విజ్ఞానం పెరుగుతుంది రైతు చేతిలో పుస్తకం ఉంటే, పొలంలో పంటతో పాటు భవిష్యత్తు కూడా పండుతుంది.ప్రతి మండలంలో ఒక మంచి గ్రంథాలయం ఉండటం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరం. ఇది విద్యార్థులు, ఉద్యోగార్థులు, మహిళలు, రైతులు అందరికీ ఉపయోగపడే జ్ఞాన కేంద్రంగా మారుతుంది. గ్రంథాలయాలు కేవలం పుస్తకాల నిల్వ కేంద్రాలు కాకుండా, ప్రజలకు అవగాహన కల్పించే వేదికలుగా మారాలి. అవగాహన కార్యక్రమాలు, సదస్సులు, వర్క్‌షాపులు, కెరీర్ గైడెన్స్ సెషన్లు లాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చదువు మీద ఆసక్తి పెరుగుతుంది. ఇంటర్నెట్, మొబైల్ ఫోన్లు విస్తృతంగా ఉపయోగంలోకి వచ్చిన ఈ కాలంలో కూడా గ్రంథాలయాల ప్రాముఖ్యత తగ్గలేదు. అసలు మరింత పెరిగింది. సోషల్ మీడియా సమాచారం ఎక్కువగా ఉన్నా, విశ్వసనీయమైన, లోతైన జ్ఞానం పుస్తకాల ద్వారానే లభిస్తుంది. డిజిటల్ లైబ్రరీలు, ఈ-బుక్స్, ఆన్‌లైన్ రిసోర్సులు కూడా అందుబాటులోకి తీసుకురావడం ద్వారా గ్రంథాలయాలను మరింత ఆధునికంగా మార్చవచ్చు. ప్రతి మండలంలో సౌకర్యవంతమైన గ్రంథాలయాల స్థాపన నూతన పుస్తకాల సమీకరణ డిజిటల్ సదుపాయాల ఏర్పాటు ప్రజల్లో పఠన అలవాటు పెంపొందించేందుకు కార్యక్రమాలు యువతను ఆకర్షించే విధంగా ఆధునిక వాతావరణ సదుపాయాలను కలిపించాలి. గ్రంథాలయాల అభివృద్ధికి మార్గాలు అవుతాయి. అదే విధంగా ప్రతి మండలంలో గ్రంథాలయాలను స్థాపించడం వలన సమాజానికి జ్ఞానం అందడమే కాకుండా, కొత్తగా ప్రభుత్వ ఉద్యోగాలు కూడా సృష్టించవచ్చు. గ్రంథాలయం సక్రమంగా నడవాలంటే వివిధ రకాల సిబ్బంది అవసరం ఉంటుంది. లైబ్రేరియన్స్, సహాయక సిబ్బంది, డిజిటల్ లైబ్రరీ నిర్వాహకులు, శుభ్రత సిబ్బంది, భద్రతా సిబ్బంది ఇలా ఒక గ్రంథాలయం ద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి. ముఖ్యంగా చదువుకున్న నిరుద్యోగ యువతకు ఇది ఒక మంచి అవకాశం అవుతుంది. డిజిటల్ లైబ్రరీలు, ఈ-సేవలు పెరుగుతున్న ఈ కాలంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వారికి కూడా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ప్రభుత్వం ఈ దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ సమస్య కొంతవరకు తగ్గుతుంది. గ్రంథాలయాలు అభివృద్ధి చెందితే, అవి స్థానిక ఆర్థిక వ్యవస్థను కూడా బలోపేతం చేస్తాయి. చిన్న స్థాయి వ్యాపారాలు, పుస్తక సరఫరా దారులు, విద్యా సేవల రంగం కూడా అభివృద్ధి చెందుతాయి. గ్రంథాలయం ఒక వ్యక్తిని మాత్రమే కాదు, మొత్తం సమాజాన్ని మార్చగల శక్తి కలిగిన కేంద్రం. చదువు సంస్కృతి పెరిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది.

**డాక్టర్. వై. సంజీవ కుమార్**
**ఫౌండర్, ప్రెసిడెంట్,**
**స్కై ఫౌండేషన్,**
**9393613555**





## ప్రగతి నగర్‌లో అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు

**నిజాంపేట్ మే 7 (జనం సాక్షి) :** మన్యం వీరుడు, విప్లవ జ్యోతి, బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భారత స్వాతంత్ర్యోద్యమ యోధుడు బట్టు అల్లూరి సీతారామ రాజు వర్ధంతి వేడుకలు ప్రగతి నగర్‌లో నిర్వహించారు. పలువురు నాయకులు అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన్యం ప్రజల కోసం ఆయన బ్రిటీష్ వారిపై చేసిన పోరాట పటిమను, వారు దేశం కోసం, ధర్మం కోసం పాటుపడిన వైనాన్ని కీర్తిస్తూ ఆయన ఆశయాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు.

## నేడు ముద్విన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు



**కడ్తాల్ మే 07 (జనంసాక్షి):** కడ్తాల మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహ్మ తెలిపారు.కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు.రైతులు,కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## సింగిల్ విండో చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గట్ల కేశవరెడ్డి

**తలకొండపల్లి మే 07(జనంసాక్షి):** హైకోర్టు కీలక ఆదేశాల మేరకు తలకొండపల్లి సింగల్ విండో చైర్మన్ గా గురువారం గట్ల కేశవరెడ్డి తిరిగి బాధ్యతలను స్వీకరించారు.గత కొంతకాలంగా కొనసాగుతున్న సింగల్ విండో చైర్మన్ ల ఎంపికపై ఉత్కంఠకు తెర దించుతూ,పాత పాలక వర్గాన్ని కొనసాగించాలని హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకుని సింగల్ విండో పాలకవర్గాలను కొనసాగిస్తూ జీవో విడుదల చేసింది.ఈ మేరకు తలకొండపల్లి పిఎసిఎస్ సెక్రటరీ ప్రతాప్ రెడ్డి,సింగల్ విండో చైర్మన్ గా గట్లవ కేశవరెడ్డి,కి నియామక ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా గట్ల కేశవరెడ్డి మాట్లాడుతూ..పదవి కాలం పూర్తయిన,రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సింగిల్ విండో పాత పాలకవర్గాలకే మళ్లీ అవకాశం కల్పించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## నేడు ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో డయల్ యువర్ డీఎం

**బోడుప్పల్-జనంసాక్షి :** ఆర్టీసీ చెంగిచెర్ల డిపో పరిధిలోని ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి గాను నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో గురువారం ఆమె మాట్లాడుతు డిపో పరిధిలోని పలు రూట్లలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ప్రయాణికుల సలహాలు, సూచనలు తెలుసుకునేందుకుగాను డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రయాణికులు శుక్రవారం సాయంత్రం 3 గంటల నుండి 4 గంటల మద్య డిపో మేనేజర్ సెల్ 78930 88433 నెంబర్‌ను సంప్రదించాలని ఆమె కోరారు.

# సర్వీసింగ్ సెంటర్‌లో అగ్నిప్రమాదం

**పది లక్షల మేర ఆస్తి నష్టం**

**ఆదుకోవాలని బాధితుడి వేడుకోలు**

**కవాడిగూడ, మే 7:** గాంధీనగర్ ఎస్‌బిఐ కాలనీలోని ఎలక్ట్రికల్ వాహనాల సర్వీసింగ్ సెంటర్లో గురువారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రేకుల షెడ్డులో కొనసాగుతున్న విద్యుత్ వాహనాల సర్వీసింగ్ సెంటర్‌లో ఎండవేడిమి ఎక్కువై ప్రమాద వశాత్తు ఒక బ్యాటరి ఉన్నఫలంగా పేలడంతో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగక పోవడంతో ఎస్‌బిఐ కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. దాదాపు పదిలక్షల రూపాయల ఆస్తినష్టం జరిగినట్లు షెడ్డు నిర్వాహకులు, పోలీసులు పేర్కొంటున్నారు. ఎస్‌బిఐ కాలనీలోని వాజ్‌పాయి స్టేడియం సమీపంలో సత్యనారాయణ అనే వ్యక్తి కొంత కాలంగా స్పెక్ట్రో ఓల్డ్ మొబిలిటి సర్వీసింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి బ్యాటరీ మెకానిక్ షాపును నిర్వహిస్తున్నాడు. గురువారం మెకానిక్‌లు విధులు నిర్వహిస్తుండగా మధ్యాహ్నం ఎండవేడిమిని తట్టుకోలేక సర్వీస్‌సెంటర్లో ఉన్న బ్యాటరీ ఒక్కసారిగా పేలిపోయి షెడ్‌లో మంటలు



అంటుకున్నాయి. సర్వీసింగ్ సెంటర్‌లోని బ్యాటరి సైకిళ్ళు, ఎలక్ట్రికల్ వాహనాలు కాలి బూడిదయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, గాంధీనగర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని రెండు ఫైరింజన్ల సహాయంతో మంటలు ఆర్పివేశారు. ఈ సందర్భంగా షాపు నిర్వహకుడు సత్యనారాయణ మాట్లాడుతూ అకస్మాత్తుగా అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో దాదాపు పదిలక్షల రూపాయల ఆస్తినష్టం జరిగిందని కన్నీళ్లు పెట్టుకున్నాడు. బాధితల ఫిర్యాదు మేరకు గాంధీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

**ప్రభుత్వం ఆదుకోవాలి: బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ**

అకస్మాత్తుగా జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా నష్టపోయిన సర్వీసింగ్ సెంటర్ నిర్వాహకులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ యువనాయకుడు ముఠా జయసింహ కోరారు. ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలసి ప్రమాదం జరిగిన స్థలాన్ని సందర్శించారు. బాధితులను పరామర్శించిన ఆయన అగ్నిప్రమాదనికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొంత కాలంగా ఎలక్ట్రికల్ వాహనాల సర్వీసింగ్ సెంటర్‌ను కొనసాగిస్తున్నారని ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో అది పూర్తిగా కాలి బూడిదయ్యాయని..నిర్వాహకులు పూర్తిగా నష్టపోయారన్నారు. బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సంఘటనా స్థలాన్ని సందర్శించిన మోకానిక్ అసోసియేషన్ ప్రతినిధులు సైతం బాధితులను ఆదుకుని న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



**మల్కాజిగిరి పోలీస్ కమీషనరేట్ నూతన సీపీగా బాధ్యతలు చేపట్టిన బి. సుమతిను మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సుమతిని శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.**

**-కాప్రా జనం సాక్షి**

## నూతన వధూవరులను ఆశీర్వదించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**బంట్వారం మే 7 (జనం సాక్షి) :** బంట్వారం మండల కేంద్రంలోని సుధాకర్ గౌడ్ ఫంక్షన్ హాల్లో జరిగిన సల్బత్తాపూర్ సుదర్శన్ మేనల్లుడి వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి వికారాబాద్ నియోజక వర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ తదితరులు



## హిందూ ధర్మరక్షక్ సంకల్పయాత్రను విజయ వంతం చేయండి

**భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్**

**తాండూరు మే 7(జనంసాక్షి) :** హిందూ ధర్మరక్షక్ సంకల్పయాత్రను విజయ వంతం చేయాలని భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్ విజ్ఞప్తి చేశారు. శనివారం హిందూ ధర్మరక్షకుడు మేవాడ్ వీరుడు శ్రీ మహారాణా ప్రతాప్ సింగ్ జయంతి మహోత్సవం సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూశనివారం ఉదయం 8:00 గం"లకు మహారాణా ప్రతాప్ విగ్రహం ఖంజాపూర్ గెట్ నుండి తాండూరు పట్టణం కాళికా మందిర్,శాంత్ మహల్ కూడలి, వినాయక్ చౌక్ ,గాంధీ చౌక్,భద్రేశ్వర్ చౌక్ వరకు బైక్ ర్యాలీ మరియు భద్రేశ్వర్ చౌక్ నందు



భారీ బహిరంగంగా సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్క హిందూ బంధువు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.